

42
డిసెంబర్ 2016

# కవితా!

సమకాలీన కవితల కాలనాళిక



# కవితా! 42

సమకాలీన కవితల కాలనాళిక

డిశంబర్ - 2016

నిర్వాహక సంపాదకుడు : శ్రీశ్రీ విశ్వేశ్వరరావు

సెల్ : 94906 34849

సంపాదకుడు : బండ్ల మాధవరావు

సెల్ : 88976 23332

బుక్ మేకింగ్ : ఎ. గిరిధర్

సెల్ : 97042 44344

మాట్లాడండి ! రాయండి !! కలవండి !!!

సాహితీమిత్రులు

Regd. No. 48/2012/IV విజయవాడ.

28-10-26, మసీదు వీధి, అరండల్‌పేట, విజయవాడ - 2

ఫోన్ : 0866 2433359 సెల్ : 9392971359

kavita.viswam@gmail.com



కవుల, రచయితల అభిప్రాయాలు వారి వారి స్వంతం. అవన్నీ అనివార్యంగా పత్రిక అభిప్రాయాలు కానవసరం లేదు. - పబ్లిషర్స్


## ఇందులో కవులు, విమర్శకులు...


| | |
|---|---|
| పలమనేరు బాలాజీ | శిఖా ఆకాష్ |
| ముసునూరు ప్రమీల | పుష్యమీ సాగర్ |
| మెర్సీ మార్గరెట్ | ఖాదర్ షరీఫ్ |
| ఆర్. శాంతసుందరి | ఎమ్మెస్ సూర్యనారాయణ |
| ఎ.కె. ప్రభాకర్ | దేవిప్రియ |
| క్రాంతి | కాత్యాయనీ విద్మహే |
| ఎస్.వి. రామారావు | కేశవ్ |
| కె. గౌతమ్ | చంద్రలత |
| జి. లక్ష్మీనరసయ్య | ఈతకోట సుబ్బారావు |
| బండ్ల మాధవరావు | కెక్యూబ్ వర్మ |


నిప్పుల కొండపైకి ఎగబాకిన యువరక్తపు ఉప్పెన కాస్ట్రో. గడ్డిపోచను ఉక్కు కవచంగా మార్చిన వజ్ర సంకల్పం కాస్ట్రో. అగ్రరాజ్యానికి కూతవేటు దూరంలో వుండి పక్కలో బల్లెమై నిరంతరం తన ఉనికిని చాటుకున్న వాడు కాస్ట్రో. దోపిడి రాజ్యంపై తన ధిక్కార బావుటా ఎగరవేసి వారి నిరంకుశత్వానికి అంకుశమై నిలిచిన వాడు కాస్ట్రో. అగ్రరాజ్యపు శతాధిక కుట్రల విష వలయంలోంచి నిరంతరం మండుతున్న అగ్ని జ్వాలగా పైకెగసి పడిన మృత్యుంజయుడు కాస్ట్రో. ప్రపంచం యావత్తూ సామ్రాజ్యవాదం ముందు మోకరిల్లుతున్న తరుణంలో ఆకుపచ్చని యూనిఫాంతో తలవంచక నిలిచిన ఏకైక శిఖరం కాస్ట్రో. పిడికెడు మందితో విప్లవం తెచ్చి అహరహము ఆ అగ్నికణాలను మండించిన కాస్ట్రో ఇప్పుడు విశ్రాంతిలోకి ఒరిగిపోయాడు. నిలువెత్తు ధిక్కారస్వరం మూగబోయింది. నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నిలవడమంటే ఏమిటో ఆచరణాత్మకంగా చూపినవాడు. నియంత బటిస్టా పాలన నుండి క్యూబాను విముక్తి చేసి అగ్రరాజ్యానికి కంటిలో నలుసులా తయారైన వాడు. కాస్ట్రో గురించి మాట్లాడుకోవాలంటే చేగువేరా గురించి మాట్లాడుకోవాల్సిందే. సామ్రాజ్యవాదానికి సింహస్వప్నమై నిలిచిన ఈ జంట, ప్రపంచ చరిత్రలో ఎర్రెర్రని అక్షరాలతో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆ విప్లవ వీరులకు వందనాలు.



# దేవుళ్ళు కొలువైన చోటు

పలమనేరు బాలాజీ

పరవశాలు, వాగ్దానాలు, కాసిన్ని జ్ఞాపకాలు
సమస్త ఆరాటాల మనుషులు
మోక్షమే లక్ష్యం
సమ్మోహనాల బోధనాలే లక్షణం
ధ్యానం, దైవ దర్శనం
విముక్తి మార్గంలో జనం, జనం జనం !

కాశీలో అంతే !
కుక్కలు గౌరవించబడతాయి
గోవులు  పూజింపబడతాయి
రాత్రులే పగలై
గాడిదలు, గుర్రాలే పురాతన
అధునాతన యంత్రాలైన
నిత్య యాత్రాస్థలం – కాశీ !

గంగ వెంట పాదాలు ప్రవహిస్తాయి
గంగ కోసం దర్శనం కోసం
గంగ కోసం స్నానం కోసం
గంగ కోసం పిండప్రదానాల కోసం
తపనంతా ఒక్కటే....
పాప ప్రక్షాళనం, ప్రాయశ్చిత్తం,
పుణ్యఫలం ! పుణ్యఫలం
జలంలో, జలంతో పుణ్యం కోసం
చేసే మనుషుల ప్రార్థనల్లో –
మరణించిన మనుషుల జ్ఞాపకాల
దుఃఖ ప్రవాహాలు మిళితం !

మంచి అమ్మమ్మలు, నానమ్మలు
మంచి మంచి తాతయ్యలే కాశీ అంతటా
మంచి కొడుకులూ కూతుర్లు
మంచి కోడళ్ళు, అల్లుళ్ళూ
మంచి మనవళ్ళు, మనవరాళ్ళూ !

వదిలించుకోవాల్సిన దాన్నేదో

వదిలించుకోవటానికి
పొందాల్సిన దాన్నేమిటో
పొందటానికి
తరలివచ్చే మనుషుల గుంపులో
ఇక్కడున్నది
గంగా ప్రవాహం కాదు
జన ప్రవాహమే !
జ్ఞాపకాల వాగ్ధానమే !
శోకంలోని వాస్తవం;
శోకంలోని అనుభవం - వాస్తవాలే !
శోకం నుండి శ్లోకం దాకా
శ్లోకం నుండి శోకం దాకా
సత్యాలే నిత్యాగ్నులై,
సత్యం, శ్లోకం శోకమై,
శ్లోకం, శోకం సత్యమై,
సత్యం శోకం శ్లోకమై,
సత్యం శ్లోకం శోకం అర్థమయ్యాక
అదృశ్యమయ్యాక
మనుషులు దుఃఖం ద్వారానో
పుణ్యజలం ద్వారానో
పుణ్యఫలం ద్వారానో
మళ్ళీ మనుషులు కావటానికి
మనసులు, ఆత్మలు శాంతించటానికి
రుణాలు తీర్చి విముక్తి పొందటానికి
వేలమైళ్ళు ప్రయాణించి కాశీ కొస్తారు.

మనుషుల్ని సంతోషపెట్టలేని కొందరు
ఆత్మల్ని శాంతింప చెయ్యాలనుకుంటారు.
అంతేనా !
కాశీఫలం మాకు,
గవ్వ ఫలం మీకు... అనేస్తారు !
త్రివేణిలో స్నానం చేసేస్తారు
పాతబట్టలు సంతర్పణలు, పిండప్రదానాలు...
ఇష్టమైన పువ్వో, కాయో, పండో
ఏమిటో - ఏదో ఒకటి వదిలేస్తారు.

కాశీ, గయ, ప్రయాగ
గంగా, యమున, సరస్వతి...
మనిషిలో మనిషే శివుడవుతాడు
మనిషిలోని శివుడే మనిషవుతాడు
శివుడిలోని మనిషే... శివుడవుతాడు !
వెళ్ళిపోయిన వాళ్ళు
ఎప్పుడూ, ఎక్కడా - తిరిగిరారు
మనుషుల్ని కోల్పోయిన వాళ్ళు
కాశీలో అయినా, గయలో అయినా
ప్రయాగలో అయినా
ఒకటే తెలుసుకుంటారు.
పురాణాలు, వేదాలు చదివినవాళ్ళు
చూడ్డమే తప్ప రాయటం తెలియనివాళ్ళు
జ్ఞానులు, వేదాంతులు, పండితులు,
ఇంకా ఆదర్శమూర్తులు...
సమస్త జనులు - కాశీలో
తెలుసుకునేది ఒక్కటే.
బహుశా
నేలపైన వుండే వాళ్ళంతా
తెలుసుకునేది, తెలుసుకోవాల్సిందీ
ఒక్కటేనేమో !
పోగొట్టుకోవటానికైనా ముందు
మనిషికి అర్థం కావాల్సిందీ,
ఆచరించాల్సిందీ ఒక్కటే !
మనిషిని గౌరవించటం, ప్రేమించటం
దేవుళ్ళు కొలువైన చోటంటే -
కాశీ ప్రయాగలు కాదు -
మన ఇండ్లే !! ■



# ఆ మణిపాల్ పిల్ల

శిఖా ఆకాష్ 7095874172

దూది మబ్బులు నవ్వినట్టు
నదిలోన చినుకు పడ్డట్టు
ఒక సొట్ట నవ్వు
ఆమె బుగ్గల మీద
అపుడే విరిసిన
జాజిపూల పరిమళమై
పలకరించింది.
ఆ పిల్ల
నవ్వులో వున్నంత అందమూ...
ఆమె దయాహృదయంలోనూ..
సేవా పథంలోనూ...
ప్రేమకు సరిహద్దులేముంటయ్?
ఆసుపత్రి గదిలో బాధల్ని ప్రేమించే...
గాయాల్ని ఓదార్చే...
హృదయానికి హత్తుకుని
ధైర్యాన్ని దానం చేసే
కరుణామూర్తిని
ఆమెలో చూసాను.
కన్నీటికి ఆనకట్టలు కట్టే
దయాహస్తాలేవో ఆమెలో కన్నాను –
ఆ చిన్ని మోములో ఎంత సహనం?
చిరునవ్వు తప్ప చీదరింపులు లేవు
క్షమ తప్ప విసుగు లేదు –
ఐ.సి.యు లో
ఆ పిల్లెంత భరోసా!
ప్రశాంతతేదో..
ఆమె చుట్టూనే
కదల బారుతున్నట్టుంది
మాటకి మాట
ఎంత ఓదార్పు – ఎంత ధైర్యం
ఎంత మధురం – ఎంత సాయం
నిబిడాంధకారపు ఆ గదిలో
ఒంటరియై వున్నప్పుడు
వెలుగు పువ్వై వికసించిన తోడు –
ఆమె నవ్వుని
అందరి పెదవుల్లోకి బదిలీ చేస్తుంది
ఆమె దయను కూడా
మనలోకి ప్రసారం చేస్తుంది...
'కాసుపత్రి' గదుల్లో కూడా
మన శ్వాసై వీచే...మన ఆశై నిలిచే
సేవా దీపాలుంటాయని
ఆమెని చూశాక తెలిసింది
ప్రేమ రూపాలు
ఎంత అపురూపముగా

వుంటాయో అర్థమైంది
చీకటికి చితి పెట్టే
కారుణ్యకాంతని చూసాను -
కోటు వేసుకున్న మల్లెపువ్వులు
స్టెత్ ధరించిన థెరిస్సాలు
నవ్వుల గులాబీలై
విరబూసే దేవదూతలు
ఇక్కడ గుంపులు గుంపులుగా
ఫ్లెమింగోల్లా... రాజ హంసల్లా...
వారి పరామర్శే కదా !
రోగికి గొప్ప స్పర్శలేపనం !
దేవతా రూపాలు
ఎక్కడో... స్వర్గంలో కాదు
మనతోనే... మనకోసమే...
మనుషుల్లోనే -
ఓ అల్లా... ఓ .... జీసస్...
హే రామ్...
ప్రేమ ఉన్నదే కదా! స్వర్గం
ప్రాణ దీపాల్ని వెలిగించేదెవ్వరు
ప్రేమ-దయ - కరుణల
దివ్య శక్తులు వీళ్ళు

కొద్ది క్షణాలే ఆ పిల్లను చూసింది
ఒక్క షిఫ్టే ఆమె డ్యూటీ చేసింది -
కురిసే కురిసే వర్షం
అకస్మాత్తుగా ఆగిపోయినట్టు
ఆ పిల్ల
నాకు మళ్ళీ కన్పించలేదు !?
నాలో ఆమె రూపు మాత్రం
చెదరి పోలేదు !?
ఇక నాకు ఆమెను చూడాలని లేదు ■
*(ఆమెలా మనుషులవ్వాలని తపన పడ్తున్నా..)*

# దుఃఖాగ్ని

ముసునూరు ప్రమీల 94410 33179

నీకేం నువ్వు వెళ్ళిపోయావు
మమ్మలనందరినీ దుఃఖసాగరంలో ముంచి
ఎన్నాళ్ళో ఎదురు చూసి
నీకు నచ్చిన కంపెనీలో
ఉద్యోగం సంపాదించావ్
ఆఫీసు డ్యూటీకని కదా చెప్పి వెళ్ళావు
మరి అటునుంచటే ఎటు వెళ్ళావు
ఏమాటా అమ్మ నాన్నతో
చెప్పకుండా చెయ్యవు కదా?
గేటు చప్పుడైతే చాలు
విరబూసిన చేమంతులు
నువ్వువచ్చావేమో అని చూస్తున్నాయి.

పెరటిలో సంపెంగ చెట్టు నువ్వు వస్తావని.
తనతో మాట్లాడతావని చూస్తోంది

ప్రతి సాయంత్రం
సన్నజాజులు విచ్చుకుంటూ
నీ కోసమే చూస్తున్నాయి

నీ వెంట మేం రాలేక నిన్ను మరువలేక
నువ్వు నాటిన మొక్కల్లో
నిన్ను చూసుకుంటూ
నీతో చెప్పే ఊసులన్నీ వాటితో చెప్తున్నాం...
ఏ తలుపు చాటునో దాగి
నన్ను భయపెట్టాలని
చూస్తున్నావా నాన్నా
నాన్నా అని నేను ఇంకెవరిని
పిలవనురా కన్నా. ■




# అస్తిత్వ పోరాటానికి దిక్సూచి "మూడవ మనిషి"!!

అస్తిత్వ పోరాటం ఎప్పుడూ సంఘర్షణ తో కూడుకున్నదే ..అది వ్యవస్థల మధ్య కావొచ్చు, వ్యక్తిగతం గా అయినా ఉండొచ్చు ..మన మధ్యలో తిరుగాడే మూడోమనిషి అంతరంగానికి అక్షర రూపమే ఈ "మూడవ మనిషి" దీర్ఘ కవిత..సాధారణ కవితా సంపుటి కి దీర్ఘ కవిత భిన్నంగా ఉంటుంది.

సమాజం లో వివక్షతకి గురి అవుతున్న హిజ్రా బతుకుల సజీవ చిత్రమే "మూడవ మనిషి". రాసిన వారు రేణుక అయోలా గారు. నిబద్ధతతో, నిజాయితీతో సహానుభూతి కలిగి అక్షరీకరించారు. "ఒక శరీరం లో రెండు రూపాలతో కొట్టు మిట్టాడుతున్నప్పుడు ఒక స్త్రీ రూపం కోసం" తాను ఏదైతే సాధించాలని కలగన్నాడో ఎంతవరకు సాధించగలుగుతాడో తెలియదు.."మగపిల్లవాడు" మంత్రసాని గొంతులో సంతోషం. అమ్మ పడే వేదన మింగేసింది. వయస్సు వసంతం లా వెలుగుతున్నప్పుడు ఓ దిగులు మేఘం అడుగుతుంది "ఈ ఆడంగితనం" ఏమిటి రా? పుట్టుక మగది, కానీ విరుద్ధలక్షణాలని చూసి చింతపడుతుంది. ఎదుగుతున్న వయసు పై ఆడతనం పరవళ్లు తొక్కుతున్నప్పుడు, తాను అద్దం లో ప్రతిబింబమై ప్రతిఫలించినపుడు, ఒక సందేహం "రెండు శరీరాలతో లోకం రహదారుల వెంట నడవగలనా ?" తనలోని సంఘర్షణ అగ్నిలా దహిస్తుంది..పసితనపు యుద్ధాల ను దాటుకొని ఎలాగోలా స్కూలు గుమ్మాలనుంచి కాలేజ్ మెట్లు ఎక్కుతాడు, కానీ అక్కడ కూడా విశాలతత్త్వం లేని ఇరుకు సందులో గడ్డి పోచలా నిలబడ్డానని వాపోతాడు.

తన శరీరం ఇచ్చిన గుర్తింపు ను ప్రతి చూపు తడుముతున్నప్పుడు, ఆడతనం మీద జోకులేసినప్పుడు ఏర్పడిన గాయాలు పచ్చిగా నొప్పెడతాయి" అతడు తన మనసులో కలుగుతున్న భావ సంఘర్షణకి, సంఘం చూపిస్తున్న వివక్షతకి మధ్యలో నిలబడి ఉన్నాడు. "ఏ బెంచి లో కూర్చోవాలి ?.. ఎవరి పక్కన కూర్చోవాలి సందేహం లో వికసిస్తున్న వయస్సు, రహదారిలో వెలగని దీపం అయింది...శరీర రీత్యా అతడు అయినా, అతను మానసికంగా "ఆమె" గానే ఫీల్ అవుతున్నాడు.. ఈ రెండిటి మధ్య నలుగుతూ "పూర్తి ఆడతనానికి సిద్ధపడని శరీరం, నాటకంలా ప్రదర్శించబడేది."

ఇంకా మగతనం చాయలు శరీరాన్ని వీడలేదు ..మానసికంగా అతను ఆమెగా మారినా శరీరాన్ని కావలించుకున్న మగతనపు ఛాయలను వదిలించుకోవాలి..తొడల మధ్యలో "స్త్రీ బతుకుని హేళన చేసేది / స్త్రీ ని ఎదగనివ్వని పురుష అధికారం తెగిపోతే కానీ స్త్రీగా నిలదొక్కుకోలేదు" అని డిసైడ్ అయ్యాక, శరీరం చెట్టునుంచి కొమ్మలు నరకాలి అనుకున్నప్పుడు నిశ్శబ్దం మొత్తానికి ఎలాగోలా స్త్రీతనానికి అడ్డుగా నిలిచినా దాన్ని తొలిగించేస్తాడు ఆమె గా మారిన అతను .. "ఇప్పుడు నేను స్త్రీని, రేపటి వెలుగులోకి తొంగి చూస్తున్న ఒంటరి నక్షత్రాన్ని" ..తన అస్తిత్వం మారిపోయాక ఎన్నో ప్రశ్నలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kavitaa+42**

* * *